
https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
గురువారం / ఏప్రిల్13 / 2023
https://vijayamdaily.com





- బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో అపశృతి
- టపాసులతో కాలుస్తుండగా పూరిగుడిసేలో పడి అగ్నిప్రమాదం
- మంటలు ఆర్పేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ కార్యకర్తలు
- పేలిన గ్యాస్.. ఎగిసి పడిన మంటలు.
- ముగ్గురు మృతి, ఐదుగురికి తీవ్ర గాయాలు..మరో ముగ్గురికి స్వల్పగాయాలు
- ఘటనపై స్పందించిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్

# చీమలపాడులో రక్త కన్నీరు..

కారేపల్లి, కామేపల్లి, ఖమ్మంప్రతినిధి- ఏప్రిల్12 (విజయం న్యూస్): ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో విషాదం నెలకొంది.. చీమలపాడు గ్రామంలో రక్తకన్నీరు జరిగింది.. టపాసుల కాల్చే సంబురంలో చాలా దారుణం చోటు చేసుకుంది.. బాణాసంచా పూరిగుడిసే పై పడటంతో అగ్రిప్రమాదం జరిగింది. గుడిసేలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలడంతో మనుషులు చెల్లాచెదురుగా పడిపోయారు.. కాళ్లు విరిగిపడిపోయాయి. చేతులు విరిగిపోయాయి.. అక్కడిక్కడే ఇద్దరు చనిపోయారు. చికిత్స కొసం తరలిస్తుండగా మరోకరు చనిపోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు.. దీంతో ఆత్మీయ సమ్మెళనం కాస్త రక్త కన్నీరు గా మారిపోయింది. అరుపులు, కేకలతో చీమలపాడు గ్రామం బోరుమన్నది. బీఆర్ఎస్ నాయకులు గాయపడిన వారిని ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలిస్తుండగా ఒకరు

వివరాలు 02లో..

## మా అజెండా బీఆర్ఎస్‌ను ఖతం చేయడం

- పదిమంది బీఆర్ఎస్ అభ్యర్థులని ఓడించడమే మా లక్ష్యం
- ఖమ్మం రాజకీయాల్లోనూ సంచలనం ఖాయం
- పదికి పది సీట్లు పొంగులేటి టీమే గెలుస్తుంది
- స్కూటర్ మీద తిరిగి ఈ స్థాయికి ఎదిగిన తీరును ఒప్పుకున్నాం
- జర్నలిస్ట్ సోదరులకు సాయం చేయడానికి పొంగులేటి సిద్ధమే...
- మీ వంతుగా ఎన్ని ఎకరాలు ఇస్తారు..?
- ఎంపీ నామాను ఇంటిపేరుతో దూషించి మళ్లీ మీ పార్టీలోకి చేర్చుకున్న విషయం మర్చిపోయారా...
- తమ్ముడ్ని సర్పంచ్ గా గెలిపించుకోలేని లింగాల కమల్ రాజు నీకు మాట్లాడే అర్హత లేదు
- ఆగలేకపోతే ఏదైనా ఓ ఛానల్ లో పోల్ పెట్టండి
- ఒక్క శాతం పోల్ శీనన్నకు తక్కువ వచ్చినా పోటీ నుంచి తప్పుకుంటాం....
- విలేకరుల సమావేశంలో పొంగులేటి వర్గీయులు మువ్వా విజయబాబు, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, డాక్టర్ కోటా రాంబాబు, మలీదు జగన్

6లో..

## తెలంగాణలో రోల్డ్ మోడల్‌గా సత్తుపల్లిని తీర్చిదిద్దాం..



సత్తుపల్లి ఏప్రిల్ 12 (విజయం న్యూస్ ) : సత్తుపల్లి ని తెలంగాణ రాష్ట్రంలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దామని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

- మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి
- మాకు సీతారామ ప్రాజెక్టు నీళ్ళు లంక సాగరకు చేరుతాయి
- త్వరలో పెనుబల్లి రైల్వే హబ్ గా తీర్చిదిద్దుతాం మాజీ మంత్రి తుమ్మల
- ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ని మూడోసారి ఆశీర్వదించాలి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్
- నవంబర్ నెలలో జరగబోవు మహా కురుక్షేత్రం యుద్ధంలో బీఆర్ఎస్ పక్షాన మన వంతు పాత్ర పోషించాలి ఎమ్మెల్సీ తాత మధు
- జిల్లాలో డబ్బు రాజకీయం నడుస్తుంది ప్రజలందరూ న్యాయం కెల్లి నిలబడాలి ఎమ్మెల్సీ తాతా మధు
- ఈ నెల చివరి మాసంలో సొంత స్థలాల్లో డబల్ బెడ్ రూమ్ మంజూరు చేయిస్తాం ఎమ్మెల్యే సండ్ర
- త్వరలో పెనుబల్లి నుంచి పోడు భూములపై హక్కులు కల్పించడానికి శ్రీకారం చుడుతాం ఎమ్మెల్యే సండ్ర

6లో..

# చీమలపాడులో రక్త కన్నీరు

- పత్రిక విలేకరికి స్వల్ప గాయాలు
- క్షతగాత్రులను కాన్వాయిలో ఖమ్మం తరలింపు
- మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించిన వైద్యులు
- ఖమ్మం ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత..ఆందోళనకు దిగిన కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలు
- ఆసుపత్రి ఎదుట భారీ బందోబస్తు
- బోరుమంటున్న కుటుంబ సభ్యులు..
- ఎక్స్ గ్రేషియా తో పాటు విషాదం వ్యక్తం చేసిన సీఎం, మంత్రులు కేటీఆర్, పువ్వాడ, నామా



మొదటి పేజీ తరువాయి..

చనిపోయారు. ఖమ్మం జిల్లా సింగరేణి మండలం చీమలపాడులో మంగళవారం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆపశృతి చోటుతేసుకుంది. నాయకలకు ఘన స్వాగతం పలికేందుకు కార్యకర్తలు కాల్చిన టపాసులు రక్తపాతం సృష్టించింది. టపాసులు గుడిసెను అంటుకోవటం దానిని ఆర్పేక్రమంలో కార్యకర్తలు, పోలీసులు దానిని కెమెరాలలో బంధించటానికి జర్నలిస్టులు ప్రయత్నం చేస్తున్న క్రమంలో ఒక్కసారి గుడిసెలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలి అక్కడ ఉన్న వారిపైకి దూసుకవచ్చింది. ఈ ప్రమాదంలో ఒక్కరు అక్కడి కక్కడే మృతి చెందగా మరోకరు ఆసుపత్రిలో మృతి చెందారు. ఇంకో ఇద్దరు హైదరాబాద్ తరలిస్తుండగా చనిపోగా, మరో నలుగురు తీవ్రగాయపడ్డారు. దీనికి సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడు గ్రామంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంను తలపెట్టింది. ఆ సమ్మేళనంకు ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ లు హాజరైనారు. సభ ప్రాంగణంకు 100 మీటర్ల దూరంలో కార్యకర్తలు తమ నాయకులకు స్వాగతం పలుకుతూ బాణాసంచా కాల్చారు. ఆ సమయంలో బాణాసంచా పక్కనే ఉన్న గుడిసె పై పడి ఆది కాలింది. దీంతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.

## - క్షణాల్లో రక్తపాతం

గుడిసెకు అంటుకున్న మంటలను ఆర్పేందుకు పోలీసులు, కార్యకర్తలు ప్రయత్నిస్తుండగా ఒక్కసారి గుడిసెలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో సిలిండర్ ఇనుప రేకులు కార్యకర్తలు, పోలీసులపైకి దూసుక రావటంతో చీమలపాడులోని ఆత్మీయ సమ్మెళన కార్యక్రమ స్థలంలో రక్తపాతం జరిగింది.. నలుగురు చనిపోగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.. ఒక కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడ్డారు. స్టేషన్ చీమలపాడుకు చెందిన బానోత్ రమేష్, అజ్మీర మంగు లు మృతి చెందారు. మహారాష్ట్రకు చెందిన వలస కూలీ సందీఫ్ రెండు కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. తడికలపూడికి చెందిన తేజావత్ భాస్కర్, గేటురేలకాయలపల్లికి చెందిన ధర్మసోత్ లక్ష్మన్ ఇద్దరి ఎడమకాళ్లు తెగిపోయాయి. విలేకరిగా పని చేస్తున్న వెంకిట్యాతండాకు చెందిన అంగోత్‌కుమార్ ఎడమకాలిపాదం తెగిపోయింది. సింగరేణి సీఐ జీపు డ్రైవర్ కానిస్టేబల్ దేవా నవీన్ కాలు విరిగింది, నారాటి వెంకన్నకు సీలిండర్ గ్యాస్ మంటతో కాలుతీవ్రగాయమైంది. కారేపల్లికి చెందిన మరో విలేకరి తేళ్ల శ్రీనివాసరావుకు కాలికి స్వల్పగాయమైంది.

## ఘటన ప్రాంతంలో చెల్లచెదురుగా మాంసం ముద్దలు

గ్యాస్ సిలిండర్ పేలటంతో సీలిండర్ ఇనుస రేకులు దూసుకరావటంతో కాళ్లలో నుండి పొట్టలో నుండి దూసుక పోవటంతో ఘటన ప్రాంతంలో మాంసం ముద్దలు చెల్లచెదురుగా పడిపోయాయి. ఆప్రాంతంలో ఏమి జరుగుతుందే అర్థం కాక కార్యకర్తలు ఆర్తనాదాలు చేస్తూ ప్రాణాలు కాపాడుకోవటానికి పరుగులు పెట్టారు. గాయపడిన వారి కుటుంబికులు ఏడ్పులతో హృదయవిదారకంగా మారింది. తమ వారి ఏమి జరిగిందో నని సమ్మేళనం వచ్చి వారు అతృత పడ్డారు.

## ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత

చీమలపాడు ఘటనలో తీవ్రంగా గాయపడ్డ బాధితులను పరామర్శించేందుకు వచ్చిన ప్రతిపక్షాల బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట బైఠాయించి కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. కారేపల్లి మండలం చీమలపాడు లో టిఆర్ఎస్ నాయకులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో బాణాసంచా కాలుస్తుండగా పూరి గుడిసె మీద పడి పూర్తిగా దగ్ధమై పక్కనే ఉన్న గ్యాస్ సిలిండర్ మీద పడి గ్యాస్ సిలిండర్ పేలడం వల్ల ఒక వ్యక్తి మృతి చెందాడు, చాలామందికి తీవ్ర గాయాలు అయ్యాయి, ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చేరుకుని బాధితులను పరామర్శించారు. ప్రమాద బాధితులు ఆస్పత్రిలో సరైన వైద్యం అందించడం లేదని కాంగ్రెస్ నాయకులు తెలియజేయడం జరిగింది. బాధితులను పరామర్శిస్తుండగా పోలీసులు అత్యుత్సాహంతో నాయకులను బయటకి లాగేయడం జరిగింది. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సరైన వైద్యం అందించాలని బాధితులకు రూ. కోటి రూపాయలు ఎక్స్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ముందు బేటాయించి నిరసన తెలియజేశారు. దీంతో పోలీసులు వారందరిని అరెస్ట్ చేసి టూటౌన్ పోలీస్ స్టేషన్కు తరలించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు పోలీసులపై, బీఆర్ఎస్ పార్టీ పై మండిపడ్డారు. ఆత్మీయ సమ్మెళనాల పేరుతో ప్రజల జీవితాలను చిన్నాబిన్నం చేస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీ చేసిన తప్పుకు మూల్యం చెల్లించాల్సిందేనని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్, టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, వడ్డే నారాయణ, రాందాసు నాయక్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బాలాజీ నాయక్, కార్పొరేటర్ దుద్దుకూరు వెంకటేశ్వర్లు, బచ్చలకూర నాగరాజు, యడవల్లి నాగరాజు, హుస్సేన్, గోపాల్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## చీమలపడు ఘటనలో భాధితుల వివరాలు

1.సందీప్(ఎడమకాలు పోయింది,మరో కాలు నుజ్జు నుజ్జు అయింది)
2.తేజావత్ భాస్కర్ (తడికల పూడి గ్రామం, ఎడమకాలు పోయింది)
3.బాణోత్ రమేష్ (చనిపోయాడు), స్టేషన్ చీమలపాడు
4.ఆంగోత్ కుమార్(ఎడమ కాలు పోయింది),వెంకట్యా తండా
5.ధర్మసూత్ లక్ష్మణ్ , గేటు కారేపల్లి(ఎడమ కాలు నుజ్జు నుజ్జు)
6.మంగు (మరణించాడు) భార్య ఇద్దరు పిల్లలు.
7. అజ్మీర నవీన్ సీఐ పోలీస్ కానిస్టేబుల్, కారేపల్లి
8. నరాటి వెంకన్న(స్వల్ప గాయాలు)
9 తేళ్ల శ్రీనివాస్ (రిపోర్టర్)
10. బండి రామారావు (ఐ న్యూస్ రిపోర్టర్. ఇల్లందు.)
11. అజ్మీర హరిబాబు (తీవ్ర గాయాలు)

## మంత్రి పువ్వాడకు సిఎం కేసీఆర్ ఫోన్..

**బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామి..**

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడులో జరిగిన ఘోర ప్రమాదం పట్ల బిఆర్ఎస్ అధినేత సిఎం కె.చంద్రశేఖర్ రావు, రాష్ట్ర మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిండెంట్ కే.తారకరామారావు తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఉహించని రీతిలో సిలిండర్లు పేలి ఇద్దరు కార్యకర్తలు మరణించడం, పలువురికి తీవ్ర గాయాలు పాలయ్యారని తెలిసిన వెంటనే రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి, ప్రమాదం జరిగిన ప్రాంతంలో వున్న ఎంపీ నామా నాగేశ్వర్ రావు కు ఫోన్లు చేసి ప్రమాదం వివరాలు తెలుసుకున్నారు. మరణించిన కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని సిఎం భరోసా ఇచ్చారు. తాము అండగా వుంటామని స్పష్టం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలందించాలని అధికారులను ఆదేశించారు.

# జై భారత్ మంచిర్యాల బహిరంగ సభకు భారీగా ప్రజలు తరలిరండి

**విలేకర్ల సమావేశంలో పువాళ్ళ దుర్గా ప్రసాద్, జయప్రకాష్**

**(మధిర-విజయం న్యూస్)**

మంచిర్యాల జిల్లాలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన జై భారత్ బహిరంగ సభకు ప్రజలందరు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్, పీసీసీ ప్రధాన కార్యదర్శి రాపోలు జయప్రకాష్ కోరారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర నియోజకవర్గ స్థాయి మండల అధ్యక్షులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, మధిర నియోజకవర్గం ఇంచార్జ్ రాపోల్ జయప్రకాష్ విచ్చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ....దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నిరంతరం పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ గారికి మద్దతుగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క గారి పాదయాత్ర మంచిర్యాల చేరుకున్న సందర్భంగా ఈనెల 14న మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నస్పూర్ కలెక్టరేట్ ఎదురుగా ఉన్న మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు మధిర నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. దేశ సంపదను కార్పొరేట్ వ్యక్తులకు దోచిపెడుతున్న ప్రధాని మోడీని ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ పట్ల బిజెపి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ఆదాని ఆస్తులపై జేపీసీ వేయాలని కోరిన రాహుల్



గాంధీని సభలో లేకుండా చేసే కుట్రలో భాగమే ఈ అనర్హత వేటు అని పేర్కొన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం సాగిస్తున్న కుట్రలను వ్యతిరేకిస్తూ రాహుల్ గాంధీకి మద్దతుగా నిర్వహించే ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టిపిసిసి అధ్యక్షుడు యనమల రేవంత్ రెడ్డి రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ మరియు ఏఐసీసీ ప్రతినిధులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకు చాటి చెప్పడానికి నిర్వహించే బహిరంగ సభకు ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మధిర బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, జిల్లా నాయకులు కన్నెబోయిన గోపి, పేంద్రా అంజయ్య, బండారు నరసింహారావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి రామారావు, దుంప వెంకటేశ్వర రెడ్డి, పులిబండ్ల చిట్టిబాబు, బిట్రా ఉద్దండయ్య, షేక్ జహంగీర్, పగిడిపల్లి డేవిడ్, రామారావు, ఆదిమూలం శ్రీనివాసరావు, బాజీ మొదలగు వారు పాల్గొన్నారు

**చీమలపాడు ఘటన పట్ల టీడీపీ ఖమ్మం జిల్లా నాయకులు: కూరపాటి సంతాపం**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలోని కారేపల్లి మండల పరిధిలో గల చీమలపాడులో జరిగిన ప్రమాదం పైన తెలుగుదేశంపార్టీ ఖమ్మం పార్లమెంట్ అబ్జర్వర్ శ్రీ కూరుపాటి వెంకటేశ్వర్లు గారు, దిగ్భ్రాంతి చెంది ఆవేదన వ్యక్తం చేశారు, సంఘటనలో పార్టీ కార్యకర్తలు మృతి చెందటం పట్ల ఆయన సంతాపం వ్యక్తం చేశారు,మృతుల కుటుంబాలకు,50 లక్షలు క్షతగాత్రులకు 10 లక్షల ఎక్స్గ్రేషియా తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ప్రభుత్వం క్షతగాత్రులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## కాంగ్రెస్ నేత బొంగా తల్లి బాలమ్మకు నివాళ్లు అర్పించిన రాయల

**(కూసుమంచి-విజయంన్యూస్)**

కూసుమంచి మండలం సంధ్యతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగా నాయక్ గారి మాతృమూర్తి బానోతు బాలమ్మ(80) మంగళవారం రాత్రి అనారోగ్యంతో బాధపడుతు ఇంట్లోనే మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బొంగా నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు యడవల్లి రాంరెడ్డి, పెంద్ర అంజయ్య, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, బానోతు రాములు నాయక్, బుస్సా మాదవ్ రెడ్డి, బెల్లి శ్రీశైలం తదితరులు హాజరై కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## రైల్వే లైన్ శాటిలైట్ సర్వేను అడ్డుకున్న రైతులు

**(ఖమ్మంరూరల్-విజయంన్యూస్)**

ఖమ్మం రూరల్ మండలంలో నిర్వహిస్తున్న రైల్వే లైన్ సర్వేపై రైతులు, ప్రజల నుంచి నిరసనగలం వ్యక్తమౌతుంది. తమ పచ్చని పంట పొలాలు, నివాస స్థలాలను కూల్చాలని చూస్తే తీవ్ర స్థాయిలో పరిణామాలు ఉంటాయంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు.తాజాగా బుధవారం పల్లెగూడెం- ముత్తగూడెం వద్ద ప్రైవేట్ ఏజెన్సీ బృందం సర్వే చేస్తుండగా రైతులు ప్రజలు అడ్డుకున్నారు. తమ ఇండ్లను కూలుస్తూ పచ్చని పంట పొలాలను ధ్వంసం చేయడానికి మీరెవరు అంటూ వారిని నిలదీశారు. సర్వేను ఏ నిబంధనల మేరకు ఎవరు చెప్తే చేస్తున్నారంటూ మండిపడ్డారు. మీ దగ్గర ఉన్న పత్రాలు ఏమున్నాయంటూ వాగ్వాదానికి దిగారు. తమ పొలాలు ఇండ్ల లోనుంచి సర్వే చేపడితే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. దీంతో సర్వే చేస్తున్న ప్రైవేట్ ఏజెన్సీ బృందం అక్కడి నుంచి వెళ్లిపోయారు. గత కొన్ని రోజుల క్రితం మద్దులపల్లి వద్ద సర్వే నిర్వహిస్తుండగా అక్కడి రైతులు కూడా ప్రైవేట్ ఏజెన్సీ సర్వే బృందంతో వాగ్వాదానికి దిగి పంపించేసిన విషయం విధితమే.

## రేపు జరిగే అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

**ఖమ్మం, ఏప్రిల్ 12(విజయంన్యూస్):**



ఈ నెల 14న నిర్వహించు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 8.00 గంటలకు జిల్లా ప్రజాపరిషత్ కూడలిలో డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, అనంతరం శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఉదయం 10.30 గంటలకు సమావేశం, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు పాల్గొని జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలనీ కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మృతుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటాం

**విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, వైరా ఎమ్మెల్యే లావు డ్యా రాములు నాయక్ వెల్లడి**

**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 12(విజయంన్యూస్):**

చీమలపాడు ఘటన పట్ల ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నామ మాట్లాడారు. ఈ ఘటన తనను ఎంతో బాధించిందని విచారం వ్యక్తం చేశారు. ఇంతకాలం మాతో తిరిగిన పార్టీ కుటుంబ సభ్యులు మాకు ఆకస్మికంగా దూరం కావడం తీవ్రంగా బాధించిందన్నారు.పార్టీ కార్యకర్తలు మృతి చెందడం పట్ల తీవ్రంగా చింతిస్తున్నామని పేర్కొన్నారు.మా కళ్ళ ముందే ఈ ఘటన జరిగిందని తెలిపారు.ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు కార్యకర్తలకు పార్టీ తరఫున రూ.5లక్షలు ,గాయపడిన వారికి రూ.2 లక్షలు ఆర్థిక సాయం అందజేయనున్నట్లు తెలిపారు .అలాగే నామ ముత్తయ్య ట్రస్ట్ నుంచి మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు , గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించ నున్నట్లు నామ వెల్ల డించారు .ఘటనలో ఇద్దరు చనిపోగా ,నలుగురు గాయపడ్డారని ,మరొకరు పరిస్థితి సీరియస్ గా ఉందని తెలిపారు .ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి లోనూ,ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని ఏర్పాటు చేశామన్నారు. అవసరమైతే అత్యవసరంగా హైదరాబాద్ తరలించేందుకు కూడా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ విషయమై డాక్టర్లతో నిత్యం సమాలోచనలు జరుపు తున్నట్లు తెలిపారు.



**ఘటన పట్ల చింతిస్తూ మూడు రోజుల సంతాప దినాలు**

ఘటన పట్ల చింతిస్తూ సంతాప సూచకంగా మూడు రోజుల పాటు సంతాప దినాలు పాటించనున్నట్లు నామ తెలిపారు. .ముఖ్యమంత్రి కేసీఆర్ ,మంత్రి కేటీఆర్ సూచనల మేరకు కార్యకర్తలకు అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.మృతుల కుటుంబాలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉండడడం తోపాటు వారి కుటుంబాలను జాగ్రత్తగా చూసుకుంటుందని నామ నాగేశ్వరరావు తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ ఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇన్ని రోజులు ఆత్మీయ సమ్మేళనాల్లో ఉత్సాహంగా, చురుగ్గా పాల్గొన్న కార్యకర్తలు కళ్ళముందు చనిపోవడం తమను ఎంతగానో బాధించిందన్నారు. ప్రభుత్వ పరంగా మృతుల కుటుంబాలను అన్నివిధాల ఆదుకుంటామని ,వారికి అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు. ఈ సంఘటనను జీర్ణించుకోలేకపోతున్నామని తెలిపారు .జిల్లాలో మూడు రోజుల పాటు సంతాప దినాలు పాటించనున్నట్లు వెల్లడించారు. వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఈ ఘటన జరగడం చాలా బాధించిందన్నారు. ఇన్ని రోజులు కళ్ళ ముందు తిరిగిన కార్యకర్తలు ప్రాణాలు పోగొట్టుకోవడం బాధించిందని చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండదండగా ఉంటుందని తెలిపారు . క్షతగాత్రులకు మెరుగైన, నాణ్యమైన చికిత్స అందిస్తామన్నారు. విలేకరుల సమావేశంలో రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం , కారేపల్లి మండల సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ,కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కారేపల్లి దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రెండో విడత గొర్రెల పంపిణి కోసం ఏర్పాట్లు చేయండి

## అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, ఏప్రిల్ 12(విజయంన్యూస్):**

జిల్లాలో రెండో విడత గొర్రెల పంపిణీ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో రెండవ విడత గొర్రెల పంపిణీ పథకం అమలుకు విధి విధానాలపై అధికారులతో కలిసి గొర్రెల పెంపకందారుల సంఘాల అధ్యక్షులు, ప్రమోటర్స్ లకు కలెక్టర్ అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రెండో విడత గొర్రెల పంపిణీ పథకాన్ని అధికారికంగా ప్రారంభిస్తుందని అన్నారు. జిల్లాలో మొదటి విడత క్రింద 15,660 మందికి గొర్రెల యూనిట్లు ఆందజేసినట్లు ఆయన తెలిపారు. 16,639 మంది లబ్ధిదారులకు రెండో విడత క్రింద పథకం అమలు చేయాల్సి ఉందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి ప్రభుత్వం ప్రారంభించిన వెంటనే జిల్లాలో గొర్రెల పంపిణీ అమలు జరిగేలా సన్నద్ధం కావాలని కలెక్టర్ అన్నారు. గొర్రెల యూనిట్ పంపిణీ లబ్దిదారులకు సంబంధించిన కుల ధృవీకరణ పత్రం, బ్యాంక్ ఖాతా జిరాక్స్ కాపీ, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ, నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ మొదలైన సర్టిఫికెట్స్ లను దరఖాస్తుతో పాటు సంబంధిత పశు సంవర్థక అధికారికి సమర్పించాలన్నారు. లబ్దిదారుని వాటా క్రింద 43 వేల 750 లను వాళ్ళ వర్చువల్ అక్కౌంట్ లో జమ చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 9,000 మంది లబ్దిదారులు తమ వాటా ధనం జమ చేశారని, వారు డాక్యుమెంట్లను పశువైద్య



అధికారికి సమర్పించాలని, లబ్దిదారుని వాటా ధనం ఇంకా చెల్లించని వారు, వారి వాటా ధనం , పైన తెలిపిన ధృవ పత్రాలను సంబంధిత పశు వైద్యాధికారికి సమర్పించాలని కలెక్టర్ అన్నారు. గొర్రెల పంపిణీ యూనిట్ల లబ్ధిదారులకు కుల ధ్రువీకరణ పత్రాల జారీకి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. 2022 ఆగష్ట్ నెలలో గొర్రెల పంపిణీ పథకం అమలుకి సంబంధించి గ్రామాల ప్రాధాన్యతా క్రమం నిర్ణయించామని, దాని ప్రకారమే పథకం అమలు జరుగుతుందని, రాబోయే కొన్ని వారాలలోనే రెండవ విడత గొర్రెల పంపిణీ ప్రారంభం అవుతుందని, అందరూ ఈ విషయాన్ని పరిగణించి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెండవవిడత గొర్రెల పంపిణీ కోసం ఎంపికైన లబ్దిదారులలో మరణించిన వారి స్థానంలో వారి నామినీలకు యూనిట్ అందించడం జరుగుతుందని, సదరు నామినీలు చనిపోయిన లబ్దిదారుల మరణ ధృవీకరణ పత్రం, నామినీ ధృవీకరణ పత్రం, నామినీ ఆధార్ కార్డ్, నామినీ కులధృవీ కరణ పత్రం లను, నామినీ బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలను వారి సంఘ అధ్యక్షుల ద్వారా, సంబంధిత పశు వైద్యాధికారికి సమర్పించాలని అలాగే ఆ నామినీలు చనిపోయిన లబ్దిదారుల కుటుంబ సభ్యులు అయ్యి ఉండాలని, వీరు గతంలో గొర్రెలను పొంది ఉండకూడదని కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు, ప్రకాశం, కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు జిల్లాల్లో ఖమ్మం జిల్లాకు సంబంధించి గొర్రెల కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు, లబ్ధిదారులు పై జిల్లాల నుండి కొనుగోలు ప్రక్రియ చేయాలన్నారు. రవాణాకు సంబంధించి టెండర్లు ఫైనల్ చేసినట్లు, కొనుగోలుకు లబ్దిదారుడి వెంట అధికారులు వెళ్తారని ఆయన తెలిపారు. గొర్రెలు లబ్దిదారుడి గ్రామానికి చేరుకునే ముందే దాణా సిద్ధం చేస్తామని, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుతామని ఆయన అన్నారు. గొర్రెల షెడ్ ల నిర్మాణానికి ఉపాధి హామీ నుండి మంజూరుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మొదటి విడతలో జరిగిన అనుభవాలను, సమస్యలను అధిగమించి ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా అన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. సమావేశంలో గొర్రెల పెంపకందారుల సంఘ అధ్యక్షులు అడిగిన సందేహాలను నివృత్తి చేసి, వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ అవగాహన సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, పశు సంవర్థక శాఖ జాయింట్ డైరెక్టర్ డా. వేణు మనోహర్, అసిస్టెంట్ డైరెక్టర్లు డా. భాను చౌదరి, డా. రమణి, గొర్రెల పెంపకందారుల సంఘాల అధ్యక్షులు, ప్రమోటర్లు, పాల్గొన్నారు.

# ఈనెల 14న జరిగే భారీ బహిరంగ సభకు రండి.. తరలిరండి

## - విలేకర్ల సమావేశంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు



**(నేలకొండపల్లి/కూసుమంచి-విజయంన్యూస్)**

ఈ నెల 14న రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నేలకొండపల్లి మండల నుంచి అధిక సంఖ్యలో పాల్గొనగలరు..ఏఐసీసీ అగ్రనేత మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ గారిపై బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా అక్రమ కేసులు నమోదు చేసి ఆ కేసులపై రెండేళ్ల జైలు శిక్ష పడేలా చేసి ఆయనపై ఎంపీగా అనర్హత వేటు వేసి ఒక్కరోజు లోనే ఇంటిని సైతం ఖాళీ చేయించి ఒక భారీ కుట్రకు తెరలేపారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, రాహుల్ గాంధీకి మద్దతుగా ఉండాలన్న లక్ష్యంతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలో భాగంగా మంచిర్యాలలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని విజ్ఞప్తి.రాహుల్ గాంధీ కి అండగా ఉందాం. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందమని పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు కోరారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, సభ్యత్వాల మండల ఇంచార్జ్ రేగురి హనుమంతరావు, మండల నాయకులు దోసపాటి శేఖర్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు, యస్.సి.సెల్ నాయకులు సూరేపల్లి రవి, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాధ్,పగిడిమర్రి అజయ్,ధనవత్ సంతోష్,భూక్యా బాలాజీ, తదితరులు పాల్గొన్నారు..

# రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చిన బికు ప్రశ్నించే గొంతులపై నిర్బంధం

ప్రజా చైతన్యమే లక్ష్యంగా ప్రజాపోరు యాత్ర
మీడియా సమావేశంలో సిపిఐ నేతలు భాగం, పోటు
(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):

అనేక దశాబ్దాల పాటు ప్రజా స్వామ్య భారతదేశంలో కొనసాగిన రాజ్యాంగ విలువలకు బిజెపి తిలోదకాలు ఇచ్చిందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం పునాదులుగా రూపుదిద్దుకున్న వ్యవస్థ ఇప్పుడు బిజెపి కారణంగా ప్రమాదంలో పడిందన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థ మోడీ విధానాలతో కుదేలైందన్నారు. సంపన్నుల కోసం మాత్రమే బిజెపి పాలన కొనసాగుతుందని సామాన్యులు సమిధలు అవుతున్నారన్నారు. కార్పొరేట్ శక్తులకు అన్ని వనరులు కల్పిస్తున్నా బిజెపి అంబానీ, అదానీలను పెంచి పోషిస్తుందని ఆయన ఆరోపించారు. మతం పేరున విభజన తీసుకు వచ్చి రాజకీయ లబ్ది పొందెందుకు ప్రయత్నిస్తుందని ఈ క్రమంలో బిజెపి విధానాలను ప్రశ్నించిన వారిపై నిర్బంధాలు పెరుగుతున్నాయని ప్రశ్నించే వారిని జైళ్లలో పెడుతున్నారని హేమంతరావు తెలిపారు. దళితులు, మైనార్టీలు, మహిళలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. ఆర్థిక కుంభకోణాలకు సంబంధించి విపక్షాలు అనేక ఆరోపణలు చేసినా మోడీ సర్కార్ స్పందించక పోవడం శోచనీయమన్నారు. ప్రైవేటీకరణ ఫలితంగా రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు ఆయా వర్గాలకు దక్కడం లేదని బిజెపి, ఆర్ఎస్ఎస్లు రిజర్వేషన్ వ్యతిరేకులని ఆయన విమర్శించారు. మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపిని ఇంటికి పంపడం ఎజెండాగా వామపక్ష లౌకిక ప్రజాతంత్ర శక్తుల ఐక్యతకు సిపిఐ కృషి చేస్తుందన్నారు.

### - 14 నుంచి ప్రజాపోరు యాత్ర :

ఈనెల 14 నుంచి 21 వరకు ఖమ్మంజిల్లాలో సిపిఐ ప్రజా పోరు యాత్రను నిర్వహించనున్నట్లు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. పెండింగ్ సమస్యల పరిష్కారం,




జనచైతన్యం లక్ష్యంగా జరగనున్న ప్రజాపోరు యాత్రలో పోడు భూమికి పట్టాలు, సీతారామ మొదలైన ప్రాజెక్టుల సత్వర నిర్మాణం, రేషన్ కార్డులు, మౌలిక సదుపాయాల కల్పన, ఇతర ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా ఖమ్మంజిల్లాలోని అన్ని మండలాలు సిపిఐ గ్రామాల్లో యాత్ర నిర్వహించనున్నట్లు ప్రసాద్ తెలిపారు. 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యాత్ర ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. 19న ఏన్కూరు, కాచేపల్లి, కామేపల్లి మండలాల్లోనూ, 16న రఘునాథపాలెం, కొణిజర్ల మండలాల్లోనూ, 17న మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాల్లోనూ, 18న చింతకాని, ఖమ్మం కార్పోరేషన్ ప్రాంతాల్లోనూ, 19న ముదిగొండ, నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లో సాగుతుందని తెలిపారు. ప్రతి మండలంలోనూ, బలమైన గ్రామాల్లో బహిరంగ సభలు జరుగుతాయన్నారు. 20న ముస్తఫానగర్, 21న రూరల్ మండలం ఎదులాపురం గ్రామంలో భారీ బహిరంగ సభలను నిర్వహించనున్నట్లు ప్రసాద్ తెలిపారు. ఈ బహిరంగ సభలకు సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చీమలపాడు ఘటనలో మృతులు, క్షతగాత్రుల కుటుంబాలను ఆదుకోవాలి: సీపీఎం

- క్షతగాత్రులను పరామర్శించిన పార్టీ ప్రతినిధులు
- మృతుల కుటుంబాలకు రూ. కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించాలి
- తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 లక్షలు ఇవ్వాలి..
- అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలి: జిల్లా కార్యదర్శి నున్నా



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

కారేపల్లి మండలం చీమలపాడులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో బాణాసంచా పేలి గుడిసె దగ్ధమై గ్యాస్ సిలిండర్ పేరడంతో ఇద్దరు మృతిచెందగా మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే సిపిఐ (ఎం) నాయకులు ఖమ్మం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న క్షతగాత్రులను పరామర్శించేందుకు బుధవారం హుటాహుటిన తరలివచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు క్షతగాత్రులను పరామర్శించారు. స్పృహలో ఉన్నవారికి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని అవసరమైతే హైదరాబాద్ తరలించాలని కోరారు. మృతులు, క్షతగాత్రుల కుటుంబాలను ఓదార్చారు.

**మృతుల కుటుంబాలను ప్రభుత్వమే అదుకోవాలి: నున్నా**

మృతుల కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ లేదా ప్రభుత్వపరంగా ఆదుకోవాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, కాళ్లు తెగిన వారికి రూ.50 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 20 లక్షలు చొప్పున పరిహారం అందించాలని కోరారు. ఈ ప్రమాదంలో నష్టపోయిన వారంతా 'రెక్కాడితే కానీ డొక్కాడని' నిరుపేదలు అయినందున వారి కుటుంబాలకి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# చీమలపాడు ఘటన ప్రభుత్వ హత్యనే

- చనిపోయిన వారి కుటుంబానికి రూ.కోటి, క్షతగాత్రులకు రూ.50లక్షలను ప్రభుత్వం ప్రకటించాలి
- ప్రభుత్వాసుపత్రి ఎదుట నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్
- చీమలపాడు ఘటనపై బాద్యులపై చర్యలు తీసుకొండి
- పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

కారేపల్లి మండలంలోని చీమలపాడు గ్రామంలో జరిగిన సంఘటనకు బీఆర్ఎస్ పార్టీ, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్ డిమాండ్ చేశారు. చీమల పాడు సంఘటన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు. క్షతగాత్రులను పరిశీలించి వారి ఆరోగ్య వివరాలను వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖమ్మం ప్రధానాసుపత్రి వద్ద నిరసన వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేసి టూటౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో అక్కడ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. చీమలపాడు ఘటనపై సమగ్ర విచారణ చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మెళనాల పేరుతో బీఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కళ్లు తాగిన కోతిలా వ్యవహరించడం వల్ల చీమలపాడులో ఘోర ప్రమాదం జరిగిందన్నారు. ముగ్గురు కార్యకర్తలు చనిపోవడమే కాకుండా ఐదుగురికి కాళ్లు తీసేయడం, మరికొంతమంది గాయపడటం బాధాకరమన్నారు. ఇది చాల దురదృష్టకరమని అన్నారు. అనుమతులు లేకుండా టపాసులు కాల్చిన బీఆర్ఎస్ నాయకులను, అందుకు కారణమైన ఎమ్మెల్యే రాములు నాయక్ పై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన ప్రతి ఒక్కరికి రూ.కోటి, క్షతగాత్రులకు రూ.50లక్షల ఎక్స్ గ్రేషియాను ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ గారు,పోట్ల నాగేశ్వరరావు,టీపిసిసి సభ్యులు మాలోతు రాందాస్ నాయక్,వడ్డె నారాయణరావు,బాలాజి నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు యడ్లపల్లి సంతోష్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దోబ్బాల సౌజన్య,హరినాథ్, శ్రీనివాస్,అఫ్సర్,హర్ష కూమార్,హీరా లాల్,జాని,గోపి,కోటి,ఆనందరావు, స్వామి,నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్,టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు గారు,దుద్దుకూరి వెంకటేశ్వర్లు,సైదులు,తోటకూరి రవిశంకర్,ఏలూరి రవి,బాణాల లక్ష్మణ్, బచ్చలికూరి నాగరాజు, యడవల్లి నాగరాజు,కట్టైకోల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు...



## కారేపల్లి ఘటన చాలా బాధాకరం మాజీ ఎమ్మెల్సీ టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు

కారేపల్లి బి ఆర్ యస్ ఆత్మీయ సమ్మేళనం నేపథ్యంలో జరిగిన ఘటన బాధాకరం క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి, కుటుంబాలను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ వద్ద ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు అక్రమ అరెస్టు చేసి 2టౌన్ పోలీసు స్టేషన్ కి తరలించాడాన్ని తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్సీ టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు గారు. అరెస్టు చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని పోలీసులకు వినతి పత్రం సమర్పించారు ఈసందర్భంగా మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని క్షతగాత్రులకు యాబై లక్షలు సహాయం చేయాలని బిఆర్ ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



# చీమలపాడు సంఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

## చనిపోయిన వ్యక్తి కుటుంబానికి కోటి రూపాయలు, క్షతగాత్రులకు 50 లక్షల నష్టపరిహారాన్ని అందించాలి సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా డిమాండ్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

టిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా జరిగిన ప్రమాదంలో గ్యాస్ బండ పేలిన దుర్ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం కుటుంబంలో ఒక్కరికిప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని క్షత్తగాత్రులకు 50 లక్షలు ఆర్థిక సహకరణ అందించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చీమలపాడు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ప్రభుత్వ హాస్పటల్ కు తరలించిన నేపథ్యంలో ప్రజాపంద ప్రతినిధి బృందం మృతులను క్షగాత్రులను పరిశీలించి వారి కుటుంబ సభ్యులను మాట్లాడి ఓదార్చడం జరిగింది. సంఘటన పూర్వపరాలను కుటుంబ సభ్యులుతో మాట్లాడి తెలుసుకోవడం జరిగింది. అనంతరం గోకినపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజకీయ కార్యకలాపాల సందర్భంగా అంగు ఆర్భాటాలు ప్రదర్శించి తగిన జాగ్రత్తలు పాటించని కారణంగా ఈ దుర్ఘటన జరిగిందని ఆయన అన్నారు. ఆ సంఘటనపై ప్రభుత్వం విచారణ జరిపించి నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులకు మెరుగైన వైద్యానికి అందించాలని డిమాండ్ చేశారు .చీమలపాడు సంఘటనలో నష్టపోయిన వారికి ప్రభుత్వంతో పాటు టిఆర్ఎస్ పార్టీ నుంచి కూడా నష్టపరిహారం చెల్లించాలని ఆయన సూచించారు. ప్రతినిధి బృందంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు అశోక్ నగర కార్యదర్శి ఝాన్సీ జిల్లా కార్యదర్శి రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీకి పలువురు పట్టణ నాయకులు రాజీనామా

(ఇల్లెందు-విజయం న్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యంత ప్రజాభిమానం కలిగినటువంటి మా అభిమాన నాయకుడు మాజీ ఎంపీ గౌ శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బీ.ఆర్.ఎస్ పార్టీ సస్పెండ్ చేయడం సరైన విధానం కాదని,ఎన్నికలు వచ్చినప్పుడల్లా ముఖ్యమంత్రి కెసీఆర్,కేటీఆర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సేవలు వినియోగించుకుని ఎన్నికల అనంతరం పక్కకు నెట్టడం వల్ల పలుమార్లు ఆయన అభిమానులు బీఆర్ఎస్ పార్టీపై అసహనం వ్యక్తం చేసినా కార్యకర్తలకు సర్దిచెప్పి ఒప్పించారే తప్ప ఏనాడూ పార్టీ లైన్ దాటలేదు అన్నారు.పార్టీలోని కొందరు పెద్దలు పలుమార్లు అవహేళన చేస్తూ విమర్శలు చేసినటువంటి వారిని,అధిష్టానం హెచ్చరించక పోగా,పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని పార్టీనుంచి సస్పెండ్ చేయడం లాంటి అనైతిక చర్యలవల్ల మనస్థాపానికి గురయ్యామని,మా నాయకునికి మద్దతుగా ఇల్లందు పట్టణంలోని 24వార్డులకు చెందిన ముఖ్య నాయకులం నేడు బీ ఆర్ ఎస్ పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు ప్రకటించడం జరిగిందని తెలిపారు.. ఈసందర్భంగా రాజీనామాలు చేసిన వారిలో పట్టణ నాయకులు మడుగు సాంబమూర్తి, బోల్ల సూర్యం చిల్ల శ్రీనివాసరావు, నందకిషోర్, పత్తి రంజిత్, పెద్దినేని హరినాథ్ బాబు, పెండ్యాల రాజు, బొల్లి రాజు, శివరాత్రి ఎల్లయ్య,(ఉప సర్పంచ్) రామ్ రెడ్డి, మహమ్మద్, మున్న, మహిముద్, వెంకన్న, ఎలమందరావు, నీలపు రమేష్, కౌశిక్, పూనమ్ సింగ్, దుర్గ, ఎల్లయ్య, మల్లయ్య, భరత్, సిహెచ్ రమేష్, వీరస్వామి, వెంకటేశ్వర్లు, సంతోష్ పాసి, శ్రీనివాస్, కుంట రాజు,మరికొందరు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేశారు...



# తెలంగాణలో రోల్ మోడల్‌గా సత్తుపల్లిని తీర్చిదిద్దాం..

(మొదటిపేజీ తరువాయి..)

గతంలో ముగ్గురు ముఖ్యమంత్రి వద్ద పనిచేశానని, ఏనాడు డబ్బు కోసం లొంగలేదని ప్రజాబలంతోనే ప్రజల మేలుకోరి సహకారంతోనే రాజకీయాలు చేసేంతప్ప జిల్లాలో డబ్బుతో రాజకీయాలు చేయలేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు, పెనుబల్లి మండల పరిధిలోని మండల పాడు, లంక సాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని పెనుబల్లి మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు మందలపు అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, జిల్లాలో కార్యకర్తల ఆత్మగౌరవానికి అనుకూలంగా పనిచేసే మే తప్ప కార్యకర్తల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఎప్పుడు వ్యవహరించలేదని, కార్యకర్తలు ప్రజలతోనే మా సంబంధాలు తప్ప జిల్లాలో డబ్బు రాజకీయం ఎప్పుడు చేయలేదన్నారు, ఎందరో రాజకీయ ఉద్దండు అందించిన చరిత్ర సత్తుపల్లి కి ఉందని సత్తుపల్లి చరిత్రను ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దామె తప్ప సత్తుపల్లి స్థాయిని ఎప్పుడు దిగజార్చలేదని, నాకంటే ముందు పని చేసిన జలగం వెంగళరావు గాని నేను కానీ నా తర్వాత ఎమ్మెల్యే సండ్రకాని ఎప్పుడు అలా చేయలేదన్న, కేవలం ప్రజాబలంతోనే ప్రజల అభీష్టం మేరకే రాజకీయాలు చేస్తామని, జిల్లాలో ఎన్నికల అప్పుడు వలస పక్షులు వచ్చిపోతుంటాయని వాటిని నమ్మి మీరు మోసపో వద్దన్నారు, త్వరలోనే పెనుబల్లి రైల్వే హబ్ గా మార్చి చూపెడుస్తామని, సీతారామ ప్రాజెక్టు ద్వారా లంకా సాగరకు నీళ్లు చేరుతాయని, ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు జాతీయ రహదారి మా హయాంలోనే చేపట్టామని, సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు నిర్మించనున్న గ్రీన్ పీల్ నేషనల్ హైవే కు మా వంతు సహాయ సహకారం కింద కేంద్ర



ప్రభుత్వం 10 లక్షల ప్రకటిస్తే రైతులు ఆవేదన గుర్తించి వారి పక్షాన నిలబడి ఎకరానికి 25 లక్షల నష్టపరిహారం ఇప్పించిన ఘనత శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యకు, నాకే దక్కింది అన్నారు, మాకు పదవులు ముఖ్యం కాదని ప్రజల ఆశీర్వాదం కావాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు, అనంతరం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గం చైతన్యవంతులు, విజ్ఞాన వివేకవంతులని మంచి చేసే నాయకులకు పట్టం కడతారని, రేపు రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడోసారి ఆశీర్వదించాలని, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను నాలుగోసారి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు, సత్తుపల్లి ప్రజలు మంచి చేసే నాయకుల పక్షాన నిలబడతారని నాకు నమ్మకం ఉందని రాబోయే ఎన్నికల్లో సండ్ర పక్షాన నిలబడి సండ్ర వెంకటవీరయ్యకు నాలుగో సరి ఘనవిజయం అందించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు, స్థానిక సంఘాల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కరపత్రం ముద్రించి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే ఏకైక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యనని, రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టేటప్పుడు సీనియర్ ఎమ్మెల్యే అయిన సండ్ర వెంకట వీరయ్య సూసిందు సలహాలు తీసుకుంటారని, తెలంగాణ రాష్ట్రంలో సత్తుపల్లి నియోజకవర్గానికి ముఖ్యమంత్రికి ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ గుర్తింపును సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు మూడోసారి ముఖ్యమంత్రి మీ ఆశీర్వదించి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను నాలుగో సారి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, జిల్లాలో ధనం రాజకీయం నడుస్తుందని ధనవంతులు పక్కన నిలబడతారు ప్రజాబలంతో ప్రజలకు మేలు చేసే వ్యక్తుల పక్కన నిలబడతారు తేల్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు, స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, ఈనెల చివరి మాసంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు పోడు భూములపై హక్కులు కల్పించేందుకు పోడు హక్కుల పత్రాలు పంపిణీ కార్యక్రమం పెనుబల్లినుంటే శ్రీకారం చుడతామని, వచ్చేనెల లొ సొంత స్థలాల్లో డబల్ బెడ్ రూమ్ నిర్మించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి ఆ పథకం కూడా మంత్రివర్యులు హరీష్ రావు చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని అది కూడా త్వరలో జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు, నియోజకవర్గంలో మండలాల వారీగా సంక్షేమ పథకాల అందజేత గురించి కరపత్రం ముద్రించి మీ మీ ప్రాంతాలలో జరిగిన అభివృద్ధిని వివరించటం జరుగుతుందని ఈ అభివృద్ధిని మీ కళ్ళకు కట్టినట్లు మీ ముందే ఉందని తప్పకుండా రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తారని నమ్ముతున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు, ముఖ్యమంత్రి కెసిఆర్ సర్వతో కోట్లాది రూపాయల నిధులను సత్తుపల్లికి మళ్లించి అనేక సంక్షేమ కార్యక్రమాలు తోపాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు, అనంతరం వైరా నియోజకవర్గ కారేపల్లి మండలం చీమలపాడు జరిగిన సంఘటన గూర్చి సమాచారం అందుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సంఘటనలో మృతి చెందిన మృతులకు సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు,ఈ కార్యక్రమంలో జిల్లా డి సి ఎస్ ఎం ఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకటరావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షురాలు లక్కినేని అలేఖ్య, జడ్పిటిసి సభ్యులు చెక్కిలాల మోహన్రావు, కల్లూరు మండల అధ్యక్షులు పాలపు రామారావు, సొసైటీ చైర్మన్ బో బో లు లక్ష్మణరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, మండల పాడు సర్పంచి తడికమళ్ళ మంగమ్మ, బీఆర్ఎస్ నాయకులు ముక్కర భూపాల్ రెడ్డి, నీలాద్రి దేవస్థానం చైర్మన్, పసుమర్తి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు కోటగిరి సుధాకర్ బాబు, పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మా అజెండా బీఆర్ఎస్‌ను ఖతం చేయడం



(ఖమ్మం ప్రతినిధి–విజయం న్యూస్):

ఐపీఎల్ మ్యాచ్లో రింకూ సింగ్ చివరి ఓవర్లో ఐదు బంతులకు వరుసగా ఐదు సిక్సను కొట్టి జట్టును గెలిపించడమే కాకుండా... రికార్డు సృష్టించాడు... అలాంటి రికార్డే ఖమ్మం రాజకీయాల్లోనూ రాబోవు ఎన్నికల్లో నమోదు కాబోతుంది.... పదికి పది సీట్లను పొంగులేటి టీమ్ గెలిచి ప్రభంజనం సృష్టించబోతుందని పొంగులేటి వర్గీయులు మువ్వా విజయబాబు, మద్దినేని బేబి స్వర్ణకుమారి, డాక్టర్ కోటా రాంబాబు, మలీదు జగన్ పేర్కొన్నారు. పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... మా జెండా అజెండా బీఆర్ఎస్ అభ్యర్థులని ఓడించి మా నాయకుడు అన్నట్లు ఒక్కరంటే ఒక్కరిని కూడా అసెంబ్లీ గేటును తాకనివ్వకపోవడమేనన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆయన ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు శీనన్న స్కూటర్ మీద తిరిగే వారని అంటున్నారని... ఆ విషయం శీనన్నే కొన్ని వందలసార్లు చెప్పారన్నారు. ఆయన స్కూటర్ మీద తిరిగే స్థాయి నుంచి ఈ స్థాయికి ఎలా ఎదిగారో ఉమ్మడి ప్రజలందరకీ తెలుసని అన్నారు. జర్నలిస్ట్ సోదరులకు సాయం చేయడానికి శీనన్న సిద్ధంగానే ఉన్నారని... మీ వంతుగా ఎన్ని ఎకరాలు ఇస్తారని ప్రశ్నించారు.... మీ వంతు సాయం ప్రకటించండి...తక్షణమే శీనన్న స్పందిస్తాడని తెలిపారు. నాడు సీఎం కేసీఆర్ని పొగిడి ఇప్పుడు తిడుతున్నారని పొంగులేటిని. విమర్శిస్తున్నారని 2018 లో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలప్పుడు ఎంపీ నామాను సీఎం కేసీఆర్ ఇంటిపేరుతో దూషించి కొన్ని నెలలకే వచ్చిన ఎంపీ ఎన్నికల్లో పార్టీలో చేర్చుకుని సీటు ఇచ్చిన విషయం మర్చిపోయారా అని ఎద్దేవా చేశారు. రైతుల రుణమాఫీ ఊసేలేదని ఆరోపించారు. పేదల ఇళ్ల స్థలాల రెగ్యులరైజేషన్ చేసే క్రమంలో ఎస్ఆర్ఎస్ పేరుతో దోపిడి చేసుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే జీతాలు, లోన్ల విషయాల్లో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్యూరిటీ ని శీనన్నకు తగ్గించారని, జరగరానిది ఏమైనా జరిగితే రాష్ట్ర ప్రభుత్వమే దానికి బాధ్యత వహించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే వెన్ను పోటు పొడిచే నాయకులు ఉన్నారని అది మీరే గ్రహించుకోవాలని సూచించారు. ఎంపీగా పొంగులేటి ఉన్నప్పుడు 100శాతం నిధులు ఖర్చు పెట్టి ప్రశంస పత్రం అందుకున్న మాట వాస్తవం కాదా అని గుర్తుచేశారు. జూపల్లి కృష్ణారావు ఆత్మీయ సమ్మేళనానికి రావడంతో పార్టీ వ్యతిరేకులు ఇంకెంతమందిని ఐక్యం చేస్తారో అనే భయంతో పార్టీ నుంచి సస్పెండ్ చేశారని విమర్శించారు. తమ్ముడ్ని సర్పంచ్ గెలిపించుకోలేని లింగాల కమల్ రాజు నీకు అస్సలు మాట్లాడే అర్హతే లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో తేల్చుకుందాం అప్పటి వరకు ఆగండన్నారు. ఆగలేకపోతే ఏదైనా ఓ ఛానల్లో పోల్ పెట్టండి అని ఆ ఓటింగ్ లో ఒక్క శాతం పోల్ శీనన్నకు తక్కువ వచ్చినా రాబోయే ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకుంటామని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ దొడ్డా నగేష్, మందడపు తిరుమలరావు, దుంపల రవికుమార్, మియాభాయ్, కొప్పెర ఉపేందర్, ధరావత్ రామ్మూర్తి నాయక్ తదితరులు ఉన్నారు.

## ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్లను మరోసారి పరిశీలించండి

**ఖమ్మం, ఏప్రిల్ 12(విజయం న్యూస్):**

ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి పరిశీలన చేసి ధృవీకరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవికిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్లతో ఓటర్ జాబితాలో పి.ఎస్.ఈ ఎంట్రీ ధృవీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, బూత్ లెవెల్ అధికారుల నియామకం తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఫోటో సిమిలర్ ఎంట్రీ మొదటి దఫా క్రింద క్షేత్ర స్థాయిలో తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఇతర ప్రాంతాలకు తరలి వెల్లిన, మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ ఓట్లు జాబితా నుంచి తొలగించామని, తొలగించిన ఓట్లకు సంబంధించి సంపూర్ణ సమాచారం తమ వద్ద అందుబాటులో ఉండాలని, తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అవసరమైన డాక్యుమెంట్లు ఉన్నాయో లేవో ధ్రువీకరించాలని ఆయన తెలిపారు. ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ స్థాయి అధికారులు కీలకపాత్ర పోషిస్తారని, ప్రైవేట్ వ్యక్తులను బూత్ స్థాయి అధికారులుగా నియమించవద్దని, ఎక్కడైనా అలా ఉంటే ఏడు రోజులలో తొలగించి ప్రభుత్వ సిబ్బందినీ నియమించాలని ఆయన సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఓటర్ల జాబితా పై పలు సూచనలు చేసి మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న ఫోటో సిమిలర్ ఎంట్రీలను ఆర్డీవోలు, తహసిల్దార్ లు ప్రత్యేకంగా పరిశీలించాలని, అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించాలని తెలిపారు. ఓటరు జాబితా నుంచి తొలగించిన పేర్ల వివరాలు మరోసారి పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేర డాక్యుమెంట్లు సంతకాలు ఉన్నాయో లేవో తనిఖీ చేయాలని కలెక్టర్ రెవిన్యూ డివిజన్ అధికారులను, తహసిల్దారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, ప్రత్యేక ఉప కలెక్టర్ దశరథం, కల్లూరు ఆర్డీవో సూర్యనారాయణ అధికారులు పాల్గొన్నారు.